## అనంత శయనం అయ్యంగార్ సుప్రభాతం సి.డి వుంది...

నేను రెండు సంవత్సరాల క్రితం తిరుపతికి వచ్చినపుడు ఓ క్యాసెట్ కొన్నాను. దాని టైటిల్ "శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం" టిటిడి ఎస్వీడిఎస్పీ 021. అందులో ఓ వైపు స్తోత్రం, ప్రపత్తి, మంగళాశాశనం & గద్యం వుంది. మరో వైపు సహస్రనామాలున్నాయి. ఈ క్యాసెట్‌ను అనంత శయనం పార్టీ పాడింది. ప్రస్తుతం నేను ఇదే క్యాసెట్‌ను సి.డి రూపంలో పొందాలనుకుంటున్నాను. ఎక్కడ కొనగలనో తెలుపగలరు.

**టి.వి.రావు**
tbhaskar@mbox4.singnet.com.sg

...............

తెలుపగలరు. ఇదే క్యాసెట్‌ను సి.డిరూపంలో టిటిడి ఎప్పుడో వెలువరించింది. టిటిడి సమాచార కేంద్రాలతో పాటు, తిరుమల, తిరుపతిల్లోని టిటిడి పుస్తక విక్రయ కేంద్రాల్లోనూ, శ్రీవారి ఆలయంలోని టిటిడి క్యాసెట్ సెంటర్‌లోనూ కూడా లభ్యం అవుతోంది.

**కామిశెట్టి శ్రీనివాసులు,**
డైరెక్టర్, టిటిడి రికార్డింగ్ ప్రాజెక్టు

## ఇప్పుడు ఒకేరకమైన కళ్యాణమే

మేము యు.ఎస్.ఎలో వున్నాం. మేలో తిరుమలకు రావాలని అనుకుంటున్నాం. పెద్ద కళ్యాణోత్సవం టిక్కెట్టు ధర ఎంత? పెద్ద కళ్యాణం పొందటం ఎలా?

**ఎస్‌ఐగురుకాంత్@యాహు.కాం**

............

ఇప్పుడు పెద్ద కళ్యాణోత్సవం లేదు. ఒకేరకమైన కళ్యాణోత్సవం వుంది. గతంలో పెద్ద కళ్యాణోత్సవానికి అయిదు మందిని పంపేవారు. ఇప్పుడు వెయ్యి రూపాయల కళ్యాణోత్సవంలో ఇద్దరిని మాత్రం పంపుతారు. కళ్యాణోత్సవాన్ని ఇంటర్‌నెట్ కోటా ద్వారా గానీ, డి.డిని పంపి అడ్వాన్స్ రిజర్వేషన్ ద్వారా గాని మీరు రిజర్వ్ చేసుకోవచ్చు.

**సిద్దయ్య, డిప్యూటీ ఇ.ఓ (టెంపుల్ )**

## కళ్యాణోత్సవంలో మా తండ్రి కూర్చోలేరు

సార్ నా పేరు హనుమంతు.
నాకు శ్రీవారి కళ్యాణోత్సవం గురించి పూర్తి వివరాలు కావాలి. ఇప్పుడు పెద్ద కళ్యాణోత్సవం అందుబాటులో వుందా? మా తండ్రిగారి ఆరోగ్యం సరిగ్గా లేదు. ఆయన ఎక్కువ సమయం కూర్చోలేరు. అందువల్ల కళ్యాణం గురించి పూర్తిగా తెలపండి. టిక్కెట్టు ధర ఎంత? తదితర వివరాలు కూడా తెలుపగలరు.

కృతజ్ఞతలతో,
**తాలాటం హనుమంతురావు**
**టివిహెచ్ఆర్_2006@యాహు.కాం**

............

పెద్ద కళ్యాణం గురించిపై ప్రశ్నలో వివరాలు ఇచ్చాం. ఇకపోతే మీ తండ్రిగారు కూర్చోవటానికి ఇబ్బందిపడతారని రాశారు. మీ ఇబ్బందిని తిరుమలకు వచ్చిన తర్వాత కళ్యాణోత్సవ మండపం వద్ద వున్న మా సిబ్బందికి తెలపండి. వారు మీకు సహకరిస్తారు. కాసేపు మీ తండ్రిగారిని కళ్యాణమండపం ప్రాంగణంలోనే ఆయనకు ఇబ్బందిలేని విధంగా కూర్చోబెడతారు. సంకల్పం వంటివి చెప్పేపుడు మళ్లీ అందరితో పాటు వస్తే సరిపోతుంది.

**సిద్దయ్య, టెంపుల్ డిప్యూటీ ఇ.ఓ**

## మీకు తప్పకుండా గది లభిస్తుంది

మేము ఆన్‌లైన్లో అకామిడేషన్ బుక్ చేసుకున్నాం. రసీదును కూడా ప్రింటవుట్ తీసుకున్నాం. అయితే రసీదులో మాకు ఏ రూము కేటాయించారనే వివరాలు లేవు. ఇంతకు మాకు అకామిడేషన్ రిజర్వ్ అయినట్టా? లేదా? తెల్సుకోవాలని వుంది. దయచేసి తెలుపగలరు.

**సందీప్ ఇనంపూడి**
సందీప్_ఇన్నంపూడి@యాహు.కాం

...........

మీరు ప్రింట్ తీసుకున్న రసీదుతో తిరుమలలోని ఎ.ఆర్.పి కౌంటర్‌కు వస్తే అక్కడ మీకు గదిని కేటాయిస్తారు. మీరు ఇంటర్‌నెట్ ద్వారా బుక్‌చేసుకున్న వివరాలు ఆ కౌంటరలో తెలిపితే, ఆ సమయానికి ఏ ఏరియాలో ఏ నెంబర్ గది ఖాళీ వుంటే దాన్ని మీకు కేటాయిస్తారు. అందువల్ల ముందుగానే గది నెంబర్‌ను మీకు అలాట్ చేయటం వీలుపడదు. పైగా ముందుగా మీకు గది నెంబర్‌ను తెలపటం పాలనాపరంగా ఇబ్బంది అవుతుంది.

**ఎన్. భాస్కర్, ఇ.డి.పి మేనేజర్,టిటిడి**

## ఏ బ్యాంకు క్రెడిట్ కార్డు అయినా పర్లేదు

నేను ప్రతి సంవత్సరం రెండు సార్లు తిరుమలకు వస్తాను. ఆన్‌లైన్ ద్వారా టిటిడికి సిటీబ్యాంకు క్రెడిట్ కార్డు ద్వారా మాత్రమే చెల్లించాలా? ఇతర బ్యాంకుల డెబిట్ కార్డుల ద్వారా కూడా చెల్లింపులు చేయవచ్చా?

**బి.ఎస్.ఎన్.మూర్తి, కోటా (రాజస్థాన్)**
**మూర్తి.సిబిఎస్@జిమెయిల్.కాం**

................

ఆన్‌లైన్లో టిటిడికి చేసే చెల్లింపులకు ఏ బ్యాంకు డెబిట్, క్రెడిట్ కార్డు అయినా చెల్లుబాటు అవుతుంది.

**టిటిడి ఆర్థిక విభాగం అధికారి**

## ఏ చెక్ అయినా చెల్లుబాటు అవుతుంది...

నాకు ఎక్సిస్ బ్యాంకు ఖాతా చెక్‌బుక్ వుంది. నేను అహ్మదాబాద్‌లో వుంటున్నాను. నేను శ్రీవారికి 10,001 రూపాయల కానుకను చెక్ రూపంలో టిటిడికి పంపాలనుకుంటున్నాను. ఏ చిరునామాకు చెక్‌ను పంపాలి? ఏ పేరుతో చెక్‌ను పంపాలి? ఈ చెక్ టిటిడికి చెల్లుబాటు అవుతుందా?

**రాఘవన్ అయ్యర్, అహ్మదాబాద్**
రాఘవన్‌అయ్యర్@హెచ్ఎస్‌బిసి.కో.ఇన్

...........

భారతదేశంలోని ఈ జాతీయ బ్యాంకు చెక్

అయినా చెల్లుబాటు అవుతుంది. మీరు చెక్‌ను "ఇ.ఓ టిటిడి, తిరుపతి" పేరుతో టిటిడి పరిపాలనా భవనం, కపిలతీర్థం రోడ్డు, తిరుపతికి చిరునామాకు పంపగలరు.

**టిటిడి ఆర్థిక విభాగం అధికారి**

ఎం.ఓ ద్వారా శ్రీవారి హుండీకి కానుకను పంపాలంటే ఎలా?

**జి.మురళీ కృష్ణ, బళ్లారి**
**మురళీకృష్ణ@రిడిఫ్.కాం**

.........

ఎలా? మనియార్డర్‌ను 'ఇ.ఓ టిటిడి, తిరుపతి" పేరుతో పంపవచ్చు. ఇలా వచ్చిన మనియార్డర్లను తిరుపతి హెడ్‌పోస్టాఫీసు వారు టిటిడి బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు.

**టిటిడి ఆర్థిక విభాగం అధికారి**

## సప్తగిరి చందాదారులకు మూడు విన్నపాలు

నేను ఉక్రాన్ ఎంబసీలో పని చేస్తున్నాను. నా స్నేహితుడు గత ఏడాది ఆగస్టులో తిరుపతికి వెళ్లాడు. నా విన్నపం మేరకు టిటిడి సప్తగిరి మాసపత్రికకు వార్షిక చందా చెల్లించారు. అయితే నా వద్ద రసీదు పోయ్యింది. దయచేసి నాకు సప్తగిరి మాసపత్రికను పంపగలరు.

నా చిరునామా:
**జి.మోహన్ రావు,** ఎంబసీ ఆఫ్ ఇండియా, ఉక్రెన్, కేరాఫ్ డిప్లొమాటిక్ బ్యాగ్ సెక్షన్, ఎం.ఇ.ఓ, న్యూఢిల్లీ.
ధన్యవాదాలతో,
**జి.ఎం.రావు**
గన్నవరపు.ఎన్@జిమెయిల్.కాం

...............

రావుగారు, మీ చందా విషయంలో తనిఖీ చేసి తగు చర్య తీసుకుంటాం.
సప్తగిరి చందాదారులకు మూడు విన్నపాలు
1. చందా చెల్లించేపుడు మీ ఫోన్ నెంబర్ ఇవ్వండి
2. మీరు ఇలాంటి ఫిర్యాదు చేసేపుడు మీరు ఎక్కడ చందా చెల్లించారో తెలపండి.
3. ఈ నెల చందా చెల్లిస్తే మరుసటి నెల నుంచి సప్తగిరి వస్తుంది.

సప్తగిరి చందాను తిరుమలలోని బ్యాంకులలోనూ తీసుకుంటున్నాం. తిరుపతి శ్రీనివాసంలో తీసుకుంటున్నాం. మీరు ఎం.ఓల ద్వారా పంపుతారు. డి.డిలు, చెక్‌ల ద్వారా కూడా చందాలు చెల్లిస్తారు. మీరు చందాను ఏ విధంగా , ఎక్కడ చెల్లించారో కూడా ఫిర్యాదుతో పాటు తెలిపితే మేము చర్య తీసుకోవటానికి వీలవుతుంది.
అలాగే ఫోన్ నెంబర్ ఇవ్వటం వల్ల మీరు రాసే చిరునామాలో ఇబ్బందులుంటే మేమే, మీకు ఫోన్ చేసి వివరాలు తెల్సుకోవటానికి వీలవుతుంది. మీకు సకాలంలో సేవలు అందించటానికి వీలవుతుంది.
మీరు చందాచెల్లించిన 15 రోజులకు గానీ బ్యాంకు నుంచి మాకు మీ వివరాలు రావు. బ్యాంకు నుంచి వివరాలు వస్తే మా కార్యాలయంలో రెండు రోజుల్లోనే మీ వివరాలను కంప్యూటర్‌లో ఫీడ్ చేస్తాం. తద్వారా అప్పటి నుంచి మీ చందా ప్రారంభం అవుతుంది. కాబట్టి మీరు చందా చెల్లించిన మరుసటి నెల నుంచి సప్తగిరి వస్తుందని గ్రహించగలరు.

**శైలకుమార్,**
ఛీఫ్ ఎడిటర్ - సప్తగిరి మాసపత్రిక

## ఆన్‌లైన్లో చందా సౌకర్యం వుందా?

టిటిడి వారి సప్తగిరి మాసపత్రికకు మేము ఆన్‌లైన్ ద్వారా చందా చెల్లించాలనుకుంటున్నాం. ఇలాంటి సౌకర్యం అందుబాటులో వుందా?

**చంద్రమౌళి, మెండం**
చంద్రమౌళీశ్వరప్ప@డౌ.కాం

....................

ఆన్‌లైన్‌లో సప్తగిరి చందా చెల్లించే సౌకర్యం ప్రస్తుతం అందుబాటులో లేదు. సాంకేతికపరంగా వున్న ఇబ్బందుల వల్ల ఈ సౌకర్యాన్ని ప్రస్తుతం కల్పించలేకున్నాం.

**శైలకుమార్,**
ఛీఫ్ ఎడిటర్ - సప్తగిరి మాసపత్రిక

## భక్తుల సందేహాలకు - అధికారుల సమాధానాలు



ప్రపంచ వ్యాప్తంగా వున్న శ్రీవారి భక్తులకు ఓం నమో వేంకటేశాయ.కాం ద్వారా ప్రతినిత్యం మేము చేస్తున్న సేవ ఈ శీర్షిక. భక్తులకు మా వెబ్‌సైట్ ద్వారా ఇచ్చిన అనేక సమాధానాల్లో కొన్నిటిని కలియుగ నారద మాసపత్రికలో ప్రచురిస్తున్నాం. సాధారణంగా భక్తులు మాకు పంపే ప్రశ్నలను ఆయా విభాగాల అధికారుల దృష్టికి తీసుకుపోయి, వారి సమాధానాలను వీలైనంత వరకు 24 గంటల్లోనే ఓం నమో వేంకటేశాయ.కాంలో ప్రచురిస్తున్నాం. అధికారులు అందుబాటులో లేనపుడు మాత్రం కాస్త ఆలశ్యం అవుతుంది. ఈ మాసపత్రికను చదువుతున్న మీకు కూడా ఇలా ఏ విధమైన సందేహాలుంటే మాకు మెయిల్ చేయండి. లేదా ఉత్తరం రాయండి.

**ఈ శీర్షిక మెయిల్ ఐ.డి :** guide.kn@gmail.com
**మా చిరునామా :** కలియుగనారద మాసపత్రిక, 6 - 1 - 1 ఎల్, జర్నలిస్ట్ కాలనీ, అలిపిరి రోడ్డు,తిరుపతి - 517507.
**గమనిక :** జవాబులు ఉత్తరం ద్వారా కావాలనుకునే వారు, ఆ విషయం తెలిపితే అధికారుల సమాధానాన్ని మీకు ఉత్తరం ద్వారా సత్వరం తెలియజేస్తాం. భక్తుల మరిన్ని సందేహాలు - వాటికి అధికారుల సమాధానాల కోసం మా వెబ్‌సైట్‌ను సందర్శించండి. **www.omnamovenkatesaya.com**